రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 17, 2014

# అమ్రిత్సర్ లో నా అభ్యర్థిత్వం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

అమ్రిత్సర్ లోక్ సభ నియోజక వర్గానికి అభ్యర్థిగా నిలబెట్టిన బీజేపికి నా కృతజ్ఞతలు.

నేను నా చిన్న వయసులోనే అంటే 1970లోనే రాజకీయ కార్యకర్తను అయ్యాను. నేను ఎ.బి.వి.పి. తో కలిసి పని చేశాను. ఢిల్లీ యూనివర్సిటీ మరియు కాలేజిలోను ఎన్నికలలో నిలబడి విజయం సాధించాను. నా జీవితంలో అతి ముఖ్యమైన సంఘటన, లంచగుండె తనానికి వ్యతిరేఖముగా మరియు ఎమర్జెన్సీ ప్రకటించినప్పుడు జేపీ ఉద్యమములో పాల్గోనడము. నేను ఎమర్జెన్సీ మొదటి రోజునే సత్యాగ్రహము చేసి తరువాత పంతొమ్మిది నెలలు జైలులో గడపాల్సి వచ్చినది. ఆ సమయములోనే నా సిద్ధాంతాలు బలపడ్డాయి.

1980లో బీజేపి స్థాపించిన రోజు నుంచి దానిలో నేను సభ్యుడను. ఆ సంవత్సరములోనే నేను ఎ.బి.వి.పి. స్థాయి నుంచి బీజేపి స్థాయికి ఎదిగాను. నాకు పూర్తిస్థాయి రాజకీయ కార్యకర్త కావాలనే కోరిక లేదు. 1977లో నేను న్యాయవాదిగా నా ప్రాక్టీసును మొదలు పెట్టాను. 1990 నాటికి నేను ఒక సీనియర్ న్యాయవాదిని అయినాను. నేను నా వృత్తిలో ఎంత నిమగ్నమైననో అదే విదముగా బిజేపి కార్యకలాపాలలోను నిమగ్నమై నాను. నేను న్యాయవాదిగాను, కార్యకర్తగా ఉంటానని అనుకోన్నానేగానీ పూర్తీస్థాయి రాజకీయవాదిని అవుతానని ఉహించలేదు. 1980 నుండి బిజేపి ప్రచార నిర్వహణలో పాల్గొన్నాను. నేను జాతీయ సంవాద్ధాతగాను మరియు జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఉన్నాను. 1999లో మా నాయకులు అయిన శ్రీ అటల్ బిహారీ వజ్పాయీ గారు మరియు శ్రీ అద్వాని గారు నన్ను ఎన్.డీ.ఎ. ప్రభుత్వంలో మంత్రిగా ఉండమని కోరారు. నేను ఆ సమయములో ఎం.పీ. కూడా కాదు. నేను ప్రభుత్వంలో చేరి ఆరు నెలలు కాక మునుపే గుజరాత్ నుంచి రాజ్యసభకు సభ్యుడిగా అయినాను. అప్పటినుంచి నేను పార్లమెంట్ లో ఉన్నాను. ఒక మంత్రిలాగాని, ఒక పార్టీ జనరల్ సెక్రటరీగా కాని, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడుగా కాని నేను ఎప్పుడూ పార్టి అభ్యర్థుల ఎంపిక సమయములో పార్టీకి తోడుగా ఉంటాను. ఎన్నికల నిర్వహణ వ్యవహారములో ఉన్నందువలన నేను ఎప్పుడూ ఎన్నికలలో పోటి చేసే అవకాశం నాకు లభించలేదు.

ఈసారి పార్టీ నన్ను, నాకు అత్యంత ప్రీతిపాత్రమైన అమ్రిత్సర్ నగరానికి అభ్యర్థిగా నిలబెట్టింది. మన దేశంలో ఉన్న ముఖ్యమైన యాత్రస్థలాలలో అమ్రిత్సర్ కూడా ఒకటి. సంస్కృతిపరంగా కూడా ప్రత్యేకతను సంతరించుకోన్నది.

ఉత్తర భారత దేశంలో వ్యాపార లావాదేవీలకు నడిబొడ్డు లాంటిది. వ్యక్తిగతంగా నాకు ఈ నాగరానికి చాల అవినాభావ సంబందము వుంది ఎందుకంటే చిన్నతనము నుండి ఈ నగరాన్ని సందర్శించు చున్నాను. మా అమ్మ ఈ నగరానికి చెడినది. తను అక్కడే పుట్టి పెరిగినది. మా అక్క కూడా అక్కడే జన్మించినది. నా భార్య జమ్మూ కాశ్మీర్ కు చెందినప్పటికీ ఈ నగరంలో మంచి వైద్య సదుపాయాలు ఉన్నందున ఇక్కడనే పుట్టినది. మా అమ్మమ్మ వాళ్ళు అక్కడ ఉన్నందువలన నేను ఈ నగరానికి తరచూ వెళుతుండే వాదను. ముఖ్యమైన రాజకీయ ప్రచారాలకు నేను అమ్రిత్సర్ వెల్లడము జరుగు తుండేది. నేను భోజన ప్రియుడిని అయినందువలన ఈ నగరముతో నాకు ఇంకా గట్టి సంబందము ఏర్పడినది. ఇక్కడ దొరికినంత రుచికరమైన ఆహారం ఎక్కడా దొరకదు. అమ్రిత్సర్ లో నివశించే మా బందువులు, నా స్నేహితులు, మా పార్టీ సభ్యులనుంచి నుంచి శుభాకాంక్షలు అందాయి. ఈ నగరములో ఎక్కువ రోజులు గడిపేందుకు ఎదురుచూస్తున్నాను.

నా మనసును ఒప్పించేందుకు సహాయపడిన నా మిత్రుడు నవజోత్ సింగ్ సిద్దుకు అభినందనలు మరియు కృతజ్ఞ్యతలు తెలుపదలిచాను. నవజోత్ తో నా సంబంధము రాజకీయాలకన్నా అతీతమైనది. నేను ఆయన స్థానమును తీసుకోవడము అనూహ్యమైన విషయం. గత క్రొద్దిరోజులుగా నేను అమ్రిత్సర్ నుండి ఎన్నికలలో పోటీచేసి తీరాలని ఆయన పట్టుబట్టారు. ఆయన అమ్రిత్సర్ నిండి పోటీచేయాలని లేక కురుక్షేత్ర, పశ్చిమ ఢిల్లీ లాంటి ఇతర నియోజకవర్గాల నుండి పోటీ చేయాలని నేను కోరుతూ వచ్చాను. పార్టీ అధ్యక్షులు కూడా దానికి వంతపాడారు. ఎంతో ఉన్నతమైన వ్యక్తి అయిన అతను తను సొంత లేక రాజకీయ లబ్దికోసం ఆశించడం లేదని స్పష్టం చేసారు. ఆయన ఔన్నత్యం, గౌరవ ప్రదమైన పద్దతి రాజకీయాల్లో ఉన్న మనకు ఒక గుణపాఠం. క్రికెట్టులో ఆయన పేరొందిన బ్యాట్సుమాను. అయితే ఇప్పుడు నన్ను పూర్తిగా బోల్డు చేసేసారు.

✲✲✲✲✲